ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కిర్గిజ్ రిపబ్లిక్ రాజధాని బిష్కెక్‌లో ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం 13 కీలక ప్రాధాన్యత నిర్ణయాలతో విజయవంతంగా ముగిసింది.

2. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరుగుతున్న రెండు రోజుల రాష్ట్రాల సదస్సు ముగింపు సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రసంగిస్తారు.

3. టిబెట్ సరిహద్దులోని భోటెకోషి నది ద్వారా రసువా జిల్లాలోకి ప్రవేశించిన తీవ్రమైన వరదలకు వాతావరణ మార్పులే ప్రధాన కారణమని నేపాల్ ప్రధాన మంత్రి బలేంద్ర షా తెలిపారు.

4. చైనాలోని షెన్‌జెన్‌లో జరుగుతున్న చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్లు లక్ష్య సేన్ , కిడాంబి శ్రీకాంత్, తన్వి శర్మలు ఈరోజు తమ ఆటను ప్రారంభిస్తారు.

**REV SCO-INDIA-OUTCOMES**

కిర్గిజ్ రిపబ్లిక్ రాజధాని బిష్కెక్‌లో ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం 13 కీలక ప్రాధాన్యత నిర్ణయాలతో విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో SCO 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చారిత్రాత్మక 'బిష్కెట్ డిక్లరేషన్ 'తో పాటు 4 అవగాహనా ఒప్పందాలు , 20కి పైగా కీలక నిర్ణయాలను

ఆమోదించారు. ఈ సమావేశంలో ఇంగ్లీషును SCO అధికారిక నిర్వహణ భాషగా చేర్చేందుకు ఆమోదం తెలిపారు. మత్తుపదార్థాల అక్రమ రవాణా ను అరికట్టేందుకు లా ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీల మధ్య సమన్వయం పెంచడంతో పాటు 2030 వరకు డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేయాలని తీర్మానించారు. ఇది భారత్ చేపడుతున్న నార్కో-టెర్రరిజం వ్యతిరేక పోరాటానికి ఎంతగానో దోహదపడుతుంది. ఇంధన ఆదా , వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు సభ్య దేశాల మధ్య సంయుక్త ఒప్పందాలు కుదిరాయి. AI, డిజిటల్ రంగంలో సహకారం విస్తరించడం ద్వారా భారత్ తన AI నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటే అవకాశం లభించడమే కాకుండా విపత్తు నిర్వహణ , మానవీయ సాయం అందించడంలో ఉమ్మడి చర్యలకు అంగీకారం లభించింది. 25 ఏళ్లకు సరిపడా స్పష్టమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ సదస్సు ఫలితాలు మధ్య ఆసియా , యురేషియా ప్రాంతంలో భారత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని , ప్రాంతీయ భద్రతను మరింత బలపరుస్తాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**PM - JAL SHAKTI DEPT SUMMIT**

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరుగుతున్న రెండు రోజుల రాష్ట్రాల సదస్సు ముగింపు సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రసంగి స్తారు. 'టీమ్ ఇండియా' స్ఫూర్తిని బలోపేతం చేయడానికి , సహకార సమాఖ్యవాదాన్ని పెంపొందించడానికి మోదీ రూపకల్పన చేసిన వరుస విభాగాంతర సదస్సులలో ఇది మొదటిది. కేంద్రం, రాష్ట్రాలను ఒకే వేదికపైకి తెచ్చి , నీటి పారుదల రంగానికి సంబంధించిన కీలక ప్రాధాన్యతలపై చర్చించి, నిర్ణీత కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సమావేశంలో నీటి పారుదల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడం, 'జల్ సంచయ్ జన్ భాగిదారి - క్యాచ్ ది రైన్ ' వర్షపు నీటి నిల్వ ఉద్యమం, తాగునీటి వనరుల సుస్థిరత, 'జల్ జీవన్ మిషన్ 2.0' అమలు అనే నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారి స్తారు. జాతీయ లక్ష్యాల సాధనలో భాగస్వామ్య బాధ్యతను

ప్రోత్సహించడం, ఈ చర్చల ద్వారా పరిపాలన      , సేవలందింపులో స్పష్టమైన గుణాత్మక మార్పులు తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

NSD

## VP - CHHATTISGARH

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో పర్యటి      స్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రాయ్‌పూర్ 'ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ' 3వ స్నాతకోత్సవంలో పాల్గొంటారు.

NSD

### BJP-ECONOMY GROWTH

ప్రపంచవ్యాప్తంగా అనేక ఆర్థిక అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారతదేశం 7.8 శాతం జిడిపి వృద్ధి రేటును నమోదు చేసిందని బిజెపి సీనియర్ నాయకుడు, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన... ప్రపంచవ్యాప్త సంక్షోభాలు, యుద్ధాలు, ఆర్థిక సవాళ్ల మధ్య కూడా నమోదైన ఈ గణాంకాలు ప్రపంచంతో పోలిస్తే భారత్ ఎంత బలంగా ఉందో చాటిచెబుతున్నాయని అన్నారు.

బైట్ ... రవిశంకర్ ప్రసాద్, ఎంపీ

NSD

### GOYAL- MET GERMAN MINISTER

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ న్యూఢిల్లీలో జర్మనీ పర్యావరణ, వాతావరణ పరిరక్షణ, అణు భద్రతా శాఖ మంత్రి కార్స్టెన్ ష్నైడర్‌తో సమావేశమయ్యారు. రైసైక్లింగ్ విధానాలు వ్యర్థాల నిర్వహణ, పునరుత్పాదక ఇంధనం, క్లీన్ టెక్నాలజీ, సుస్థిర పరిష్కారాల రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యంపై వారు విస్తృతంగా చర్చించారు. భారత్, జర్మనీలు వాతావరణ పరిరక్షణ, సాంకేతిక ఆవిష్కరణలకు కట్టుబడి ఉన్నాయని పియూష్ గోయల్ తెలిపారు. రెండు దేశాలు కలిసి పర్యావరణ అనుకూల సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయగలవని, అలాగే నైపుణ్యం కలిగిన యువతకు కొత్త అవకాశాలను సృష్టించగలవని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న ఈ భాగస్వామ్యం సాంకేతికత, పరస్పర నమ్మకం, సుస్థిర భవిష్యత్తు కోసం పంచుకున్న బాధ్యతపై ఆధారపడి ఉందనే విషయాన్ని మంత్రి వెల్లడించారు.

NSD

**NEPAL PM ON FLOOD**

గతవారం టిబెట్ సరిహద్దులోని భోటెకోషి నది ద్వారా రసువా జిల్లాలోకి ప్రవేశించిన తీవ్రమైన వరదలకు వాతావరణ మార్పులే ప్రధాన కారణమని నేపాల్ ప్రధాన మంత్రి బలేంద్ర షా తెలిపారు. హిమాలయ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 1.8 డిగ్రీలు పెరిగినట్లు స్పష్టమైందని, ఈ విపత్తు వాతావరణ మార్పుల వల్ల సంభవించిందనడంలో ఎటువంటి సందేహం లేదని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. వాతావరణ మార్పుల ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా పడుతున్నాయని, కాబట్టి విపత్తులను ఎదుర్కొనే బాధ్యత కూడా ప్రపంచ దేశాలన్నింటిపై ఉందన్నారు. హిమాలయాల్లో వాతావరణ మార్పుల వల్ల పెరుగుతున్న ప్రమాదాలకు ఈ సంఘటన ఒక నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 26న నేపాల్-టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు, కొండచరియలు విరిగిపడి సంభవించిన ఆకస్మిక వరదలు ఉత్తర , మధ్య నేపాల్‌లోని అనేక గ్రామాలు , నగరాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 1,050కి చేరిందని అధికారులు ధృవీకరించారు. 583 మంది విదేశీయులు, 83 మంది భద్రతా సిబ్బంది తో సహా దాదాపు 4 వేల మంది గల్లంతయ్యారని జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు, నిర్వహణ సంస్థ తెలిపింది.

NSD

**RAHUL GANDHI-NASHIK VISIT**

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈరోజు మహారాష్ట్రలోని నాశిక్‌లో పర్యటిస్తారు. పార్టీ చేపట్టిన 'సృజన్ సంఘటన్ అభియాన్' కింద నియమితులైన 72 మంది జిల్లా అధ్యక్షుల శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొంటారు. గంగాపూర్ డ్యామ్ సమీపంలోని MTDC రిసార్ట్‌లో గత ఆగస్టు 24 నుండి ఈ శిక్షణా శిబిరం జరుగుతోంది.

NSD

**BADMINTON**

చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ లోని షెన్‌జెన్‌లో జరుగుతున్న చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్లు లక్ష్య సేన్ , కిడాంబి శ్రీకాంత్, తన్వి శర్మలు ఈరోజు

తమ   ఆటను ప్రారంభి  స్తారు. అలాగే పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జంట కూడా ఈరోజు బరిలోకి దిగు      తుంది.  అంతకుముందు, జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో భారత క్రీడాకారిణి ఉన్నతి హుడా టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఉన్నతి, దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గా-యున్ చేతిలో    10-21, 18-21 తేడాతో ఓటమి పాలైంది.

NSD

**UKRAINE INDIAN KILLED**

ఉక్రెయిన్‌పై రష్యా ఇటీవల జరిపిన డ్రోన్  , బాలిస్టిక్ క్షిపణి దాడుల్లో   12 మంది మరణించగా , వారిలో ఒక భారతీయ పౌరుడు కూడా ఉన్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు    వ్లోదిమిర్ జెలెన్స్కీ వెల్లడించారు. తూర్పు యురేషియా దేశంలో జరిగిన ఈ దాడుల్లో పలు నివాస భవనాలు     , మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయని, ఒడెస్సా నగరం, దాని పరిసర ప్రాంతాల్లో వేలాది కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ఆయన సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు జెలెన్స్కీ తన సంతాపాన్ని తెలియజేశారు.  భారతీయ పౌరుడి మృతి పట్ల ఉక్రెయిన్‌లోని భారత రాయబార కార్యాలయం తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ  ,  మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపింది. మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారతదేశానికి తరలించేందుకు      అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొంది.

NSD

**PARAS EP-II 01-09-26**

**REV SCO-INDIA-OUTCOMES**

The 26th Shanghai Cooperation Organisation (SCO) Summit in Bishkek has concluded with 13 key outcomes. The outcomes cover counter-terrorism, climate action, energy, disaster management and digital cooperation.

The summit adopted the historic Bishkek Declaration, marking the SCO’s 25th anniversary. It also approved four MoUs and more than 20 decisions.

A major decision was to include English as an official SCO language. Leaders also agreed to establish a Universal Centre for Countering Security Threats.

The measures will strengthen cooperation against terrorism, extremism, organised crime and other transnational threats. They will also improve security information sharing. Several decisions focus on tackling drug trafficking and synthetic drugs. These include stronger coordination among law enforcement agencies and a cooperation programme on combating drug addiction until 2030. The measures support India’s efforts against cross-border narcotics trafficking and narco-terrorism.

On climate and energy, SCO members agreed to enhance cooperation on energy conservation and efficiency. They also adopted a memorandum on combating climate change. These measures support India’s energy security and climate-resilient development goals. The summit also adopted a statement on assistance to countries affected by emergencies. It will strengthen cooperation in disaster management and humanitarian assistance, an area where India has significant capabilities. In the digital sector, members agreed to expand cooperation in artificial intelligence. The move will provide India an opportunity to share its digital and AI expertise and promote responsible and inclusive use of the technology. An agreement on information cooperation will also promote institutional exchanges and help strengthen India’s engagement with the regional media space. The Ministry of External Affairs said the outcomes give India a strategic platform to advance its positions on regional security, development and connectivity. They also strengthen India’s engagement with Central Asia and the wider Eurasian region. The MEA said, addressing the summit, Prime Minister Narendra Modi called for a roadmap for the next 25 years. He stressed the need for concrete outcomes in the areas of security, connectivity and opportunity.

The two-day SCO Summit was held at Bishkek in Kyrgyzstan, from August 31 to September 1.

**<><><> SWATI/ANI/2041**

**SHUKLA MP-I 02.09.2026**

**PM - JAL SHAKTI DEPT SUMMIT**

Prime Minister Narendra Modi will address the valedictory session of Departmental Summit of Jal Shakti Ministry in New Delhi today. The two-day Departmental Summit commenced yesterday is the first in a series of

Departmental Summits envisioned by the Prime Minister to strengthen the spirit of Team India and deepen cooperative federalism. The summit is bringing together Centre and States to deliberate on critical sectoral priorities and evolve time-bound action plans. The summit is focusing on four key areas covering timely implementation of Water Infrastructure Projects, Jal Sanchay Jan Bhagidari - Catch the Rain, Drinking Water Source Sustainability and Jal Jeevan Mission 2.0. The initiative seeks to promote shared responsibility for national goals and ensure that deliberations translate into measurable improvements in governance and service delivery.

**CB/ARZOO/ANUPAM/0405**

**SHUKLA MP-I 02.09.2026**

**VP - CHHATTISGARH**

Vice President C P Radhakrishnan will visit Raipur, Chhattisgarh, today. During his visit, the Vice President will attend the 3rd Convocation of AIIMS Raipur.

**CB/NITIKA/BHANU/0412**

**SKS:MS NP-I 01.09.2026**

**RAHUL GANDHI-NASHIK VISIT (MUMBAI METRO)**

Congress leader and Lok Sabha MP Rahul Gandhi will visit Nashik tomorrow, September 2. Mr. Gandhi will attend the concluding session of a training camp for 72 district presidents appointed under the party's 'Srijan Sangathan Abhiyan'. The camp has been underway since August 24 at an MTDC resort near Gangapur Dam. Rahul Gandhi will address the participants on the topic of "Global Politics and India." Former Maharashtra Chief Minister Prithviraj Chavan, state Congress president Harshwardhan Sapkal and AICC General Secretary (Organisation) K. C. Venugopal are among the leaders expected to attend the concluding programme. Rahul Gandhi is also expected to meet tribal students who are currently protesting in Nashik and interact with the protesters.

<>**PRARTHNA/NIVEDITA/MUMBAI/MAIL/0016 HRS**

**SKS NP-II 01-09-2026**

**UKRAINE INDIAN KILLED**

An Indian national was among 12 people killed in the latest Russian attacks on Ukraine, President Volodymyr Zelenskyy said today, as drones

and ballistic missiles struck several cities in the eastern European nation, damaging residential buildings and civilian infrastructure. In a social media post, Zelenskyy said, since yesterday evening, guided aerial bomb and drone strikes have continued against Odesa city and the surrounding region, leaving thousands of families without electricity. Overall, 12 people were killed, among them an Indian citizen, he said. Zelenskyy also expressed his condolences to everyone who has lost family and loved ones. The Indian Embassy in Ukraine said it was providing all possible assistance for early repatriation of the mortal remains. In a social media post, Indian mission said, they are deeply saddened by the tragic death of an Indian national in an attack in Ukraine. The Embassy is in touch with the bereaved family and extends its deepest condolences, the post said. The Indian Embassy further said that they are providing all possible assistance for early repatriation of the mortal remains. In this regard, the Embassy is in contact with his company and the Ukrainian authorities, it added.

Giving details of the attacks, Zelenskyy said dozens of people were injured in the strikes, which also hit Kyiv, Odesa, Kherson, Donetsk, Zaporizhzhia, Kharkiv, Chernihiv, Zhytomyr, Sumy and Dnipro regions.

<>**PTI/2315 HRS**

**SKS NP-II 01-09-2026**

**NEPAL PM ON FLOOD**

Nepal's Prime Minister Balendra Shah today said that the devastating flood that entered Rasuwa through the Bhotekoshi River bordering Tibet last week was due to climate change. In a social media post, he said, there is no doubt that climate change has caused this disaster, as it has been confirmed that the temperature in the Himalayan region has increased by 1.8 degrees. Shah further said that climate change is a global contribution and disaster response remains a global responsibility. This incident points towards the growing risk we have to bear as the consequences of climate change in the Himalayas, he said. Flash floods, triggered by a collapse or avalanche of ice and rock near the Nepal-Tibet border, devastated towns and villages in northern and central Nepal on August 26. The death toll from the floods surged to 1,050 today, officials said. Nearly 4,000 people, including 583 foreigners and 83 security personnel, remain missing, the National Disaster Risk Reduction and Management Authority said.

<>**PTI/2302 HRS**

**SKS NP-I 01.09.2026**

**GOYAL- MET GERMAN MINISTER**

Commerce and Industry Minister Piyush Goyal today met German Federal Minister for the Environment, Climate Action, Nature Conservation and Nuclear Safety Carsten Schneider in New Delhi. During the meeting, they discussed collaboration in the circular economy, waste management, renewable energy, clean technologies and sustainable solutions. In a social media post, he said that India and Germany share a commitment to climate action and innovation. He stated that both nations together can develop scalable solutions, strengthen green supply chains, and create new opportunities for skilled talent. The minister added that both nations partnership is rooted in technology, trust, and shared responsibility for a sustainable future.

<> **AMAN/2223 HRS**

**SHUKLA MP-II 02.09.2026**

**BADMINTON**

In Badminton, Indian's leading shuttlers Lakshya Sen, Kidambi Srikanth and Tanvi Sharma, will begin their campaigns today at the China Masters Super 750 in Shenzhen, Guangdong Province. Top seeds Satwiksairaj Rankireddy and Chirag Shetty will also be in action in men's double. Earlier, India’s Unnati Hooda has made an early exit from the tournament yesterday. World No. 25 Hooda lost to South Korea’s World No. 12 Kim Ga-eun in straight games, 10-21, 18-21, in the opening round of the women’s singles. In Men’s Doubles pair of Hariharan Amsakarunan and M R Arjun retired at the first-game interval in their opening-round match. The Indian duo were trailing China’s Chen Bo Yang and Liu Yi, 8-11 when they decided to concede the match.

**VISHAL/CB/NET/0604**